# యేసు, జీవనియమము

**పాఠ్యోద్దేశం :** క్రొత్త నిబంధనలో చెప్పబడిన నియమమును యేసుక్రీస్తు యొక్క జీవితము ఎట్లు బయలుపరచునో చూపుట.

## ఉపోద్ఘాతము

నజరేతు గ్రామములో నివసించుట మరియు ముప్పది ఏండ్లపాటు దేవుని కుమారునితో "భుజములు రాచుకొనుచుండుట"ను నీవు ఊహించగలవా? వారి మధ్య నున్న వారెవరో ఇశ్రాయేలీయులు ఎరుగునట్లు చేయనారంభించుటకు ముందు దేవుని కుమారుడు శరీరధారిగా నుండిన కాలమింతయే (లూకా 3:23). బహుశా ఆయన తల్లియైన మరియు మరియు ఇంకను కొద్దిమంది ఇతరులు సత్యము ఎరిగి యుండిరి (లూకా 1:35). ఆ తొలి సంవత్సరములో ఆయన ఎవరితో సాంగత్యము కలిగియుండెనో వారియొక్క దయ ఆయన మీద నుండెనుఅయితే, ఆయన ఎందుకు చెడుకార్యమును ఎన్నడను చేయలేదు? (లూకా 2:52; హెబ్రీ 4:15). ఆయన జ్ఞానము గలవాడైయుండెను మరియు ఆయన తనయొక్క తల్లిదండ్రులకు విధేయత కనుబరచెను (లూకా 2:40,51). ఆయన యొక్క మానసిక ప్రవృత్తి (temperament) ఎట్టిదనగా ఆయన నలిగిన రెల్లును కూడ విరువడు (యెషయా 42:3).

ఇశ్రాయేలు ఇంటివారితోను యూదా ఇంటివారితోను **క్రొత్త నిబంధన** చేయుటకు దేవుడు సిద్ధముగా నుండెనని యేసు ఎరుగును (హెబ్రీ 8:8). ప్రపంచ జనాభాలో అధిక భాగమునకు సువార్త ప్రకటించుటకు భౌతిక ఇశ్రాయేలీయులకును ఈ క్రొత్త నిబంధన అనుగ్రహింపబడునని యేసు ఎరుగును. మొదట క్రైస్తవులకు శుద్ధ మనస్సాక్షి నిచ్చు నిబంధన యొక్క భాగమును మనమాలోచన చేయుదము. ఇశ్రాయేలీయులతో పాటు అన్యులకు కూడా ఆయన నూతన నిబందన ఇవ్వబడుతుంది. యెషయా ప్రవచించియుండినట్లు "అన్యజనులకు ఈయన న్యాయము కనుపరచును"(యెషయా 42:1; మత్తయి 12:17-21).

## పాఠము

క్రొత్త నిబంధన **మూడు ముఖ్య భాగములను** కలిగియున్నది. అయినప్పటికిని, క్రొత్తనిబంధన యొక్క నియమమైన రెండవభాగమునకు ఈ పాఠము యొక్క అధిక భాగము సమర్పించబడును. మొదట క్రైస్తవులకు శుద్ధమనస్సాక్షి నిచ్చు నిబంధనయొక్క భాగమును మనమాలోచన చేయుదము. "నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఒకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను" (హెబ్రీ. 8:12).

క్రొత్త నిబంధనలోని ఈ మొదటి భాగము యేసు రక్తము అసవరమైయున్నది. యేసు యొక్క రక్తము కేవలము ఆయన రక్తము మాత్రమే దేవునికి అర్పింపబడవలెనని నిర్దేశించుచున్నది. ప్రతి ఆదివారము (every first day of the week)న క్రైస్తవులమైన మనము ప్రభురాత్రి భోజనములో పాలుపొందుచుండుట వలన క్రొత్త నిబంధన మూల్యము (cost of the new covenant) ను జ్ఞాపకము చేసుకొను చుందురు (అపొ.కార్య. 20:7). యేసు సిలువపై మరణించుటకు ముందురాత్రి ఈ క్రింది వివరణ ఆయనచే చెప్ప బడినది.

*ఇది నా రక్తము. అనగా పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న రక్తము.*

*మత్తయి 26:28*

క్రొత్త నిబంధన యొక్క యీ భాగము, నూతన జన్మ (new birth) పరిశుద్ధ పరచబడుట (sanctification) మరియు నీతిమంతులుగా తీర్చబడుట (justification) అను ఉపదేశములను మనకిచ్చుచున్నది (1 కొరంథీ. 1:30; 6:11). ఈ పాఠ్య క్రమము (series)ల నందు అయిదవ భాగములో యీ బోధలను గూర్చిమనము నేర్చు కొందము. ఇప్పుడు మనము దేవుడు క్రైస్తవుల మనస్సులో హృదయములో ముద్రింపగోరు చట్టములను గూర్చి ఆలోచన చేయుదము. ఇది క్రింది లేఖనములో చెప్పబడినది.

*... వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును...*

*హెబ్రీ 8:10*

**మన హృదయములలోను మనస్సులలోను దేవుడు వ్రాయగోరిన నియమములు** దైవ లేఖనముల యందు కనుగొనబడుచున్నవి (గలతీ. 1:11,12; యోహాను 6:63). "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది." అని అపొస్తలుడైన పౌలు తిమోతి చెప్పెను. (2 తిమోతి 3:16, 17). జీవవాక్యమును గూర్చినది ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకిచూచెనో,...మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచు, దానిని మీకు తెలియపరచుచున్నాము" (1 యోహాను 1:1-2) అని యోహాను చెప్పాడు.

యేసు యొక్క జీవము మానవులకు వెలుగైయున్నది (యోహాను 1:4). లేఖన ములలో దేవుని కుమారుడు బయలుపరచబడియున్న రీతిలో మనమాయనను ఎరుగుట సంభవించియున్న యెడల దేవునియొక్కయు, నిత్యజీవము యొక్కయు స్వభావమును (nature) గూర్చి మనకు అర్థమగును (1 యోహాను 5:20). దయచేసి మొదటి భాగము, మూడవ పామును పునఃశ్చరణ (review) చేయుము. నూతన నిబంధన దేవుని నిత్య రాజ్యములో దేవుని పిల్లలకు నిత్య జీవమును ఇస్తుంది. హెబ్రీ గ్రంథకర్త " అందురును నన్ను తెలుసుకొందురు" (హెబ్రీ 8:11) అని చెప్పాడు.

యేసు "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17:3) అని చెప్పెను.

నిత్య జీవితములో లాగ, జీవమంటే, మనం దేవుని ఎరిగినట్లు అర్థము. ఆయనను గురించి ఎరగటం కాదు. ప్రజల గురించి, పరిస్థితుల గురించి ఆయన ఎలా ఆలోచిస్తాడో, ఎలా అనుభూతి చెందుతాడో మనం ఎరుగగలిగి యుండాలి. అదే విధానములో మనము ఆలోచించాలి, అనుభూతి చెందాలి, లేనిచో తీర్పు దినమున మనమెవరమో తెలియదని యేసు ప్రభువు చెపుతాడు (మత్తయి 7:23). దేవుని మరియు యేసుక్రీస్తును ఎరిగిన మనము తీర్పు దినమున దేవుని రాజ్యమును నిత్య జీవమును స్వతంత్రించుకొంటాము (మత్తయి19:28,29;25:34). దేవుని రాజ్యము యొక్క అధ్యయనమునకు సంబంధించి ఆరవ పాఠములో మనస్వాస్థ్యమును గూర్చి ధ్యానము చేయుదము.

క్రీస్తు సారూప్యములోనికి మనము మార్చబడవలసియున్నాము (రోమా. 8:29). తన నియమములను దేవుడు మన హృదయముల మీదను మనస్సులలోను వ్రాయుట వలన ఫలితము క్రొత్త నిబంధన యొక్క లక్ష్యమైన యీ లక్ష్యము నెరవేర్చును. మన హృదయములలోను, మనస్సుల లోను దేవునిచే వ్రాయబడిన యీ నియమములు మనలను క్రీస్తు సారూప్యము లోనికి మార్చినయెడల క్రీస్తు తన జీవితము ద్వారా బయలుపరచి నదియు, జీవమును గూర్చి ఆయన బోధించినదియు మనలను మార్చు నియమమై యున్నది. చివరికి తేల్చి **చెప్పవలసిన దేమనగా మన జీవము యొక్క నియమము యేసే**. ఆయనే జీవాధిపతి లేక జీవమునకు కర్త (అపొ. కార్య. 3:15). దేవునికొరకును మన కొరకును దేవునివాక్య పుటలలో నుండి "జీవము నిచ్చు ఆత్మ యొక్క నియమములను" మన హృదయములలోనికిని మనస్సులలోనికిని తరలించు టయే పరిశుద్ధాత్మ జరిగించు పరిచర్యయై యున్నది (రోమా. 8:2; 2 కొరింథీ. 3:3-8,17,18). ఈ క్రింది లేఖనము ప్రకారము పేతురు చెరసాల నుండి విడుదల పొంది నపుడు యీ జీవమును ప్రకటించుమని ఒక దేవదూత అతనితో చెప్పెను.

*ఈ జీవమును గూర్చిన మాటలన్నియు ప్రజలతో చెప్పుడని వారితో అనెను. అపొ. కార్య. 5:20*

నిశ్చయముగా యేసు లోకము లోనికి అరుదెంచి, జీవము కలిగిన దేవుని కన బరచుట అత్యంత ఆవశ్యకము (యోహాను 1:18). **యేసుక్రీస్తు నిజముగా ఎవరివలె నున్నాడు?** ఈ ప్రశ్నకు మనము జవాబు కను గొనినపుడు జీవ నియమమును మనము కనుగొనియుండినట్లే. మనము నేర్చుకొని అభివృద్ధి చేసుకొన వలసినవియు, ఈ దైవీక వ్యక్తి కలిగియుండినట్టి ఉద్వేగ వైఖరులు (emotional attitudes) మరియు గుణలక్షణములు (charactertraits) ఏవి? ఎవరి శీలము నైనను మరియు వ్యక్తి త్వమునైనను మనము నిర్ణయింపగలుగు ఏకైక మార్గమే మనగా వారి యొక్క **ప్రవర్తనను పరిశీలించుటయు** మరియు వారి నోట మాటలు వినుటయునే (మత్తయి 23:25-28). మనలను గూర్చి మనము బయలు పరచుకొనగోరిన దానికంటె అధికముగా మన పలుకులు కొన్నిమారులు మనలను బయలుపరచినను, మన భాషకంటె మన ప్రవర్తనే తరచు మనలను గూర్చి యెక్కువగా సత్యమును తెలుపు చుండును. వైఖరులు నేర్చుకొనబడినవే తప్ప సహజముగా సంక్రమించినవి కావని జ్ఞాపకము చేసికొందము.

యేసు యొక్క బోధలను మనము విని వాటి ప్రకారము నడచు కొనుటకు యేసు మనలను ప్రోత్సహించుచున్నాడు అనగా ఆయన బోధల ప్రకారము మనము ప్రవర్తింపవలెను (మత్తయి 7:26). యేసుయొక్క ప్రవర్తన ఆయన స్వభావమునకు అనుగుణమైనది కావున ఆయన యొక్క చర్యలను (activites) మనము పరిశీలించి నప్పుడు ఆయన స్వభావమును గూర్చిన సరియైన అవగాహనను మనము కలిగియుండగలము. ఆయన స్వభావమును రూపొందించుకొనగలుగు నట్టి ఆరోగ్యవంతమైన వైఖరులను మనము అభివృద్ధి చేసుకొనగలము. మన హృదయముల మీదను, మనస్సులలోను దేవుడు తన నియమములను వ్రాయుటకిది యొక మార్గము.

భూమిపై జీవించిన యేసుక్రీస్తు జీవితము నుండి మనము కొన్ని లిఖిత పూర్వక సంఘటనలను (episodes) ఆలోచించి, ఆ మీదట మన జీవమునకు సంబంధించిన కొన్ని నియమములను అర్థము చేసుకొందము. క్రీస్తు వ్యక్తిత్వము యొక్క శ్రేష్టత (quality of His person) ఆయన ప్రవర్తన యొక్క గాంభీర్యత (magnificence of His behavior)కు సమానమని మనము తప్పక నమ్మవలసియున్నది. మన నిమిత్తమై సిలువ కప్పగిపబడుటకు యేసును బలవంత పెట్టిన ప్రేమను మానవులు గ్రహించుకొనలేక పోయినయెడల, క్రీస్తు శ్రమలలో అధిక భాగము మన కొరకు వ్యక్తిగతముగా నిరుపయోగమే. అనగా ఆయనను ఎరిగియుండలేదన్న మాట (యోహాను 17:3). మనము ఆయనను "ఎరుగలేక పోయిన" యెడల ఆయన శారీరక జీవితము మరియు మరణములు దేనిని మనకిచ్చుటకు ఉద్దేశింపబడినవో ఆ జీవమును మనము కలిగియుండలేము. అంత్యతీర్పు అనంతరము దేవుని నిత్య రాజ్యములో కనుగొనబడునట్టి జీవమును మాత్రమే (only kind of life) జీవ నియమము వర్ణించునని జ్ఞాపకము చేసుకొందము. ఆలాగే అభివృద్ధి చేసుకొనునట్లు మనమెట్లు రూపొందింపబడితిమో ఆ విధానమును కూడ జీవ నియమము వివరించును.

యేసు యొక్క సిలువ మరణము మానవాళి చేత ఎన్నడును సమతుల్యము (equaled) చేయబడియుండలేదు. ఇది తన స్నేహితుల కొరకును, శత్రువుల కొరకును తన ప్రాణమును (psuche) సమర్పించుటయందలి తన పాత్రలో తనంతట తాను (volunteer)గా జరిగించిన క్రియయైయున్నది. యేసు అన్యాయముగా సిలువ చేయబడిన విధము మానవుల కౄరత్వమును బయలుపరచినవి. కాని యేసు మరణము ఆయన ప్రేమను బయలుపరచినది (రోమా 5:6-

11). మనము శత్రువులమై యుండగా మనపట్ల దేవుడు వెల్లడిపరచిన ఆయన ప్రేమ ఆయన యొక్క స్వభావమును గూర్చి మనకు తెలుపును. ఈ గొప్ప జీవమును మనలో చాలామంది అంగీకరించుటకు ఇష్టపడుచున్నాము. కాని దీనిని మన జీవము యొక్క నియమముగా మనము అంగీకరించుటకు ఇష్టపడుటలేదు. జీవనియమముయొక్క విలువను యీ క్రింది లేఖనములు ఉదహరించుచున్నవి.

*ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము.*

*1 యోహాను 3:16*

*తప్పిదమునకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించిన యెడల మీకేమి ఘనము? మేలు చేసి బాధపడునప్పుడు మీరు సహించిన యెడల అది దేవునికి హితమగును ఇందుకు మీరు పిలువబడిరి.*

*1 పేతురు 2:20*

*క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి.*

*1 పేతురు 4:1*

మనము జీవము (జోయే)ను కలిగియుండునట్లును, దానిని సమృద్ధిగా కలిగి యుండుటకును యేసు తన ప్రాణము (psuche) ను పెట్టెను (యోహాను 10:10,11). అయినప్పటికిని ఈ జీవమును మనము కలిగియుండుటకు జీవనియమమును మనము అనుసరింపవలసియున్నది. సిలువపై యేసు యొక్క మరణము మనకు బలియాగము కంటె అధికము. యేసు యొక్క ప్రవర్తన (behavior) ను బలవంత పెట్టిన ప్రేమ జీవనియమమును వెల్లడిచేసినదిఆయనను చంపినవారిచే ఆ నియమము అతిక్రమించబడినది. యేసు యొక్క ప్రవర్తన ద్వారా ఆయన యొక్క ప్రేమ పూరిత వ్యక్తిత్వము బయలుపరచబడి యున్నట్లుగానే ఆయనకు జరిగించిన దానినిబట్టి ఆయనను చంపినవారి యొక్క ద్వేషపూరిత స్వభావము కూడ బయలుపరచబడియున్నది. **యేసు జీవ నియమములను** (life principles) **వెల్లడిపరిచెను.** యేసు విరోధుల జీవితమైన మరణ నియ మముల నుండి (death principles) వారి ప్రవర్తన బహిర్గతమైనది. క్రింది దానిని లోకము జీవమని పిలచుచున్నది.

*మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రతికించెను. మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి.* *ఎఫెసీ. 2:1-3*

ఇతరుల యెడల ప్రేమతో వ్యవహరించుటలోని ఫలితమును పౌలు 1 కొరింథీ. 13:3-8లో వివరించుచున్నాడు. ప్రేమ పరిపూర్ణతకు అనుబంధమైనదని అతడు కొలొస్స. 3:14లో చెప్పెను. ఇతరులతో వ్యవహరించు ఒక విధానము అనుదాని కంటె ప్రేమ అధికమైనది. ఆ సూత్రమును (principle) మనము స్వయముగా (spontaneity) ఉపయోగించినపుడు అదే మనయొక్క గుణ (quality)మైయున్నది. **అగాపే** అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడిన విధముగా ప్రేమ జీవనియమ ములతో వ్యవహరించునట్టిదియు, బహిర్గత స్పందన (external response)ను కోరుకొనునట్టిదియునైన, మనలోని అంతరంగిక శక్తి (innerresponse)ని తెలియ జేయు సంకేతము (symbol)గా వాడబడినది. దేవుడు యేసు ప్రేమయై యున్నారు. యేసు నడుచుకొని యుండినట్లు మనమును నడుచుకొందము. మనము ఆయన ఆజ్ఞలను గైకొందుము (1 యోహాను 2:3). మనము దేవుని వాక్యమును గైకొనినప్పుడు ఆయన ప్రేమ మనలో పరిపూర్ణమగును (1 యోహాను 2:5).

యేసు నడతలో కనుగొనబడు జీవనియమమును మానవులమైన మనము అనుసరించు నపుడు క్రొత్త నిబంధన మన కొరకు పనిచేయుచుండును. సత్యము మనలోనుండును (1 యోహాను 2:4). జీవపు వెలుగులో మనము నిలిచియుందుము (1 యోహాను 2:10). మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక జీవమును కలిగియుండి దానిని ఎరిగియున్నాము (1 యోహాను 3:14). మనము యేసును దేవుని ఎరిగి యుండుట వలన నిత్యజీవము మనలో ఉన్నది (1 యోహాను 2:4).మన అంతరంగిక శక్తిలో ఒక భాగముగా ప్రేమను మనము కలిగియుండి నపుడు సాటి మానవులు (other human beings) శత్రువులుగా నుండినను వారితో వ్యవ హరించుటలో "ఎన్నడును తప్పిపోనట్టి" (never failing way) విధానమును మనము కలిగి యున్నాము (మత్తయి 5:44-48).

భూమిమీదనుండగా యేసుక్రీస్తు కనుబరచిన మరియొక విశిష్ట గుణము **ఆయన యొక్క కనికరము** (compassion). కనికరము అనునది బాధితుల (distressed) వైపుగా మనలను కదిలించునట్టి అంతరంగిక బాధ (inward distsress)తో నిండిన మన అనుభూతియైయున్నది. మరియు సాధ్యమైనపుడు సహాయము చేయుటకు మనలను ప్రేరేపించును. తన ప్రవర్తనను బట్టి యేసు ఈ గుణమును కలిగియున్నాడని మనమెరుగుదుము. ఒక కుష్ఠురోగి యేసు యొక్క సహాయమును వెదకినప్పుడు యేసు యొక్క కనికరము క్రియచేయునట్లు ఆయనను కదిలించినది (మార్కు 1:41). ఆత్మీయ న్యాయకత్వము కలిగియుండని జనసమూహము కొరకు ఆయన జాలిపడెను (మార్కు 6:34). ఆహారము భుజింపకయే మూడు దినములు ఆయనను వెంబడించిన జనసమూహమునకు ఆహారము పెట్టునట్లు యేసు యొక్క కనికరము ఆయనను కదించినది (మార్కు 8:2). కనికరము ఒక జీవనియమమై యున్నదా? ఔను. ఏలయనగా, యేసు దానిని

కలిగియున్నాడు. జాలిగలమనస్సును ధరించుకొనుట ద్వారా మన యొక్క "స్వభావము" (self) నూతన పరచబడవలసి యున్నది (కొలొస్స. 3:10-13). మన క్షేమము ఘోరముగా నాశనము గావింపబడ కుండగా మన జీవిత నియమము అతిక్రమింపబడదు. ఆజ్ఞాతిక్రమము పాపమని యోహాను చెప్పెను (1 యోహాను 3:4).

ఈ భూలోకములో నుండగా యేసు **పరిచారకుని వైఖరిని** కూడ కనుబరచెను. మనము కూడ ఆయనవలె దాసుని పాత్రను వహించవలెనని ఆయన మనకు చెప్పి యుండెను (మార్కు 10:43-45). ఇంకను, ఆయన చిన్నపిల్లలను ఆశీర్వదించి యుండెను. ఏలయనగా, వారు దేవుని నిత్యరాజ్యమును స్వతంత్రించు కొనబోవు మనకు మంచి మాదిరిగా ఉన్నారు (మార్కు 10:13-16). మానవుని హృదయ కాఠిన్యము యేసును దుఃఖపరచినది (మార్కు 3:1-6; 8:11,12). ఆయనకు తారసమైన కఠిన హృదయుల కొరకు ఆయన దుఃఖించి యుండినను, ఆలాగున వారు ప్రవర్తించి నందుకు వారిపై తన కోపమును కూడ కనుపరచెను.

కోపము అనునది యేసు యొక్క వ్యక్తిత్వములోని ఒక గుణము. దానిని అభ్యాసము చేయరాదని మనము హెచ్చరింపబడితిమి (ఎఫెసీ. 4:31; కొలొస్స. 3:8). నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు (యాకోబు 1:20). మనయొక్క ఉగ్రతకు పాత్రులగు వారితో న్యాయముగా తాను వ్యవహరింతునని దేవుడు మనతో వాగ్దానము చేసెను (రోమా. 12:19). పరిపూర్ణ ప్రేమ అగాపేతో ప్రదర్శింపబడిన యెడల కోపము, మరణ నియమమగునని మనము సంక్షేపించవచ్చును. నీతిమంతుడుగా తీర్చబడ నవసరములేకుండగనే యేసు జీవమును కలిగియున్నాడు. కావున, కోపము ఆయనకు జీవనియమమైయున్నది. అయితే, మనకది మరణనియమము. మానవ పరిమితులు లేని జీవమును యేసు కలిగియున్నాడు. విశ్వాసులైన క్రైస్తవులుగా మనము జీవము (zoe)ను కలిగియున్నాము. అయితే, అది నీతిమంతులుగా తీర్చబడిన జీవము (రోమా 5:18). దీని భావమేమనగా మరణ నియమములతో మనమింకను సమస్యను కలిగి యున్నాము. తత్ఫలితముగా, న్యాయమైన కోపమును కనుబరచు స్థితిలో మనము లేము. అనారోగ్య కరమైన కోపలక్షణమును మనము అధికమించుటకు విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చు బోధ మనకు నీతిని వరముగా నిచ్చును.

యేసు భూమిమీదనుండగా మానవునిలోనున్న ఒకే ఒక గుణము ఆయనను సంతోషపరచెనని అగుపించుచున్నది. **ఆయన విశ్వాసమును కనుగొనినపుడుఎల్లప్పుడును అనుకూలముగా ప్రతిస్పందించెను.** మరియు మానవుల యొక్క అవి శ్వాసమునుబట్టి ఎల్లప్పుడును ఆయన ఆశ్చర్యపడెను (మార్కు 6:6). పక్షవాతరోగి కనుబరచిన విశ్వాసమును బట్టి ఆయన అతనిని స్వస్థపరచెను (మార్కు 2:5). నమ్మువారికి సమస్తమును సాధ్యమేనని ఆయన చెప్పెను (మార్కు 9:23). అన్యుడైన శతాధిపతి యొక్క విశ్వాసము యేసును కదిలించినందున "ఇశ్రాయేలులో నెవనికైనను నేనింత విశ్వాసమున్నట్టు చూడలేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాన"ని యేసు ఆశ్చర్యము తో బిగ్గరగా చెప్పెను (మత్తయి 8:10). ఆదాము హవ్వలు పాపములో పడిన తరువాత దేవునికి అనభ్యంతరకరమైన ఏకైక గుణము విశ్వాసమేనని మనము జ్ఞాపకము చేసుకొనినయెడల, మనలో విశ్వాసము కనుగొనినపుడు యేసు సంతోషముగా నుండునని తలంచుటకు ఆశ్చర్యము లేదు. ఆహా! క్రొత్తనిబంధన నియమము మన హృదయములలోను మనస్సులలోను దేవుడు వ్రాయగోరిన నియమములు. మన జీవనియమములను యేసుక్రీస్తులో చూచుటకు కావలసినంత విశ్వాసము ఆయన యందు మనము కలిగియుండగలము.

"క్రీస్తు విషయమైన ధర్మశాస్త్రము" జీవనియమము మరియు యేసు యొక్క **ఆజ్ఞలు** అను ఈ రెంటిని యుక్తమైన రీతిలో కలిగియున్నది (1 కొరింథీ. 9:21; యాకోబు 2:8). యేసు ఆజ్ఞలు జీవము కలిగినవి (యోహాను 12:50). యేసు యొక్క ఆజ్ఞలు మన హృదయములలోను మనస్సులలోను వ్రాయబడి నవని లేఖనములో చెప్పబడలేదు. దేవుడు మన హృదయముల మీదను మనస్సుల లోను వ్రాయగోరు నియమమునకును, ఆజ్ఞలకును కొంత వ్యత్యాసము ఉండవచ్చును.

మన **సహజకోరికల** (inherited drives) కొరకైన సంతృప్తిని ఎట్లు పొందవలెనో యేసుయొక్క ఆజ్ఞలు మనకు ఉపదేశించును. దయచేసి, మొదటి భాగము రెండవ పాఠమును చూడుము. దేవుని రాజ్యములోనికి ఎట్లు ప్రవేశించవలెనో, ఎట్లు ఆరాధించ వలెనో, క్రీస్తు సంఘముగా ఎట్లు పనిచేయవలెనో కూడ అవి మనకు బోధించును కొన్ని సందర్భములలో ఈ ఆజ్ఞలు జీవనియమమును కలిగియుండ వచ్చును. మన కోరికలకు మంచి సంతృప్తిని మనము కలిగి యుండుటకు దేవుని ఆజ్ఞలను మనము అనుసరింపవలసియున్నది. మన సహజకోరికల సంతృప్తి కొరకైన నిరీక్షణ కలిగియుండని పక్షమందు, మనలను క్రీస్తు సారుప్యములోనికి మార్చు (conforming)నట్టి జీవనియ మములను మన హృదయముల మీదను, మనస్సులలోను దేవునిని వ్రాయనీయని అసమర్థుల మగుదుమేమో. యేసు **వంటి వ్యక్తిత్వము** (personality) మరియు శీలము (character) మనము అభివృద్ధి చేసుకొనలేము. యేసు యొక్క నిత్యజీవపు నిర్వచనం దేవుని క్రీస్తును ఎరుగుట (యోహాను 17:3) కాబట్టి మనకు నియమములు, ఆజ్ఞలు తెలుపుట దేవునికి అత్యవసరము. ఆయన ఎట్లు నడుచుకొనెనో అట్లే మనమును నడుచుకొన అసమర్థులమౌదుము (1 యోహాను 2:6).

విజ్ఞాన శాస్త్రవేత్తలు ఒక ప్రకృతి నియమము (a law of nature)ను కనుగొని, దానిని అర్థము చేసుకొనినపుడు ఆ సత్యమును గూర్చి వారు చీకటిలో నుండరు. యేసును మనము కనుగొనినపుడు దేవుడు మనలను ఎందుకు సృష్టించెను, ఎట్లు సృష్టించెను. ఆయన మనలో నాటిన సహజ వాంఛలకు తృప్తిని ఎట్లు కనుగొందుము? అను సత్యములకు సంబంధించి

గ్రహింపులేకుండ ఉండలేము. మన అంతర్గత శక్తి (potential)ని మనము చేరగల సమర్థుల మౌదుము. క్రైస్తవులు మన వ్యక్తిగత స్వభావమునకు అన్వయించుకొనుటకు జీవ నియమములను కనుగొందురు. మానవులముగా, దేవుని బిడ్డలముగా మన శక్తిని అభివృద్ధిపరచుకొంటాము. మనము స్థాపింపగోరినట్టి దేవుని క్రొత్త నిబంధనలోని మూడవ విషయమిదే.

దేవుని కుమారులుగా నుండుటే మానవులముగా మన యొక్క శక్తి అయితే మొదట మనము దేవుని ఏర్పాటు లేక నిబందనలోని మరొక భాగమును మనము అంగీకరించాలి. ఇది ఎందుకంటే, పరిపక్వత చెందినవారందరూ వారి మనస్సులలో, హృదయములలో, మరియు మనస్సాక్షులలో పాపమును గూర్చిన సమస్య కలిగి యున్నారు. లోకములోని పరిపక్వత చెందిన ప్రజలు వారి మారుమనస్సులో క్రొత్త నిబంధనను అంగీకరించి, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుతారు (అపొ. కార్య. 2:38). ప్రజలు "ఆ విధమైన బోధకు హృదయములో విధేయత" చూపినప్పుడు, దేవుడు వారికి కుమారత్వమును అనుగ్రహిస్తాడు (రోమా 6:17,18). క్రైస్తవుల కొరకు హెబ్రీ గ్రంథకర్త దీనిని చక్కగా వివరించాడు" నేను వారి దేవుడనై యుందును, వారు నాకు ప్రజలైయుందురు" (హెబ్రీ. 8:10). విశ్వాసముతో క్రొత్త నిబంధనను అంగీకరించిన లోక ప్రజలందరికి, దేవుడు తానే తండ్రిగా క్రొత్త నిబందన ద్వారా ఇవ్వబడుతున్నాడు (2 కొరింథీ. 6:16-18).

## చర్చకోసం ప్రశ్నలు

1. నజరేయుడైన యేసుకు ముప్పది ఏండ్లు నిండకపూర్వము ఆయనను గూర్చి మనమెరుగగల సంగతులను వరుసగా వ్రాయుము.
2. లోకములో యేసు యొక్క పనికి ఫలితముగా మానవులకు దేవుడు ఏమి అనుగ్రహించెను?
3. క్రొత్త నిబంధనలో ఎన్ని భాగములు కలవు (హెబ్రీ. 8:10-12)?
4. క్రీస్తు యొక్క రక్తము క్రొత్తనిబంధనలోని ఏ భాగమునకు అవసరము?
5. ప్రజలు క్రీస్తును ఎరుగుటకు క్రొత్త నిబంధనలో నున్న అవసరమైన భాగమేది?
6. మన హృదయములలోను మనస్సులలోను దేవుడు వ్రాయగోరిన నియమములను యేసుక్రీస్తు తానే ప్రతిబింబింప జేయునని మనమెట్లు తెలిసికొనగలము?
7. దేవుని ఆజ్ఞలు మరియు క్రొత్త నిబంధన నియమములు అనువాటిమధ్య వ్యత్యాసమేది కాగలదు?
8. భూమి మీద నేడు పరిశుద్ధాత్మ జరిగించు పరిచర్య ఏది?
9. క్రీస్తునందు మనకొరకైన జీవనియమమును గుర్తించుటకు ప్రయోగింపబడిన కొన్ని పదజాలములను వరుసగా వ్రాయుము?
10. దేవుని ఆజ్ఞలకు మనము లోబడినప్పుడు వేటిని తృప్తి పరచుకొందుము?
11. క్రీస్తుయొక్క ప్రవర్తనను గూర్చిన అధ్యయనము దేనిని బయలు పరచును?
12. సిలువలో వ్రేలాడుచుండగా యేసు ఏ జీవనియమమును బయలు పరచెను?
13. యేసును చంపినవారు ఏ విధమైన నియమములతో వ్యవహరించు (functioning) చుండిరి?
14. వారేమి చేయవలెనని యేసును చంపినవారికి చెప్పబడెను.
15. అగాపే అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడిన ప్రేమ అను పదమును నిర్వచింపుము?
16. ప్రేమగాక యేసు ప్రవర్తనచే తరచు వ్యక్తపరచబడిన ఒక లక్షణము ఏదో చెప్పుము?
17. మానవులకు సంబంధించి యేసు భూమి మీద ఏ పాత్రను నిర్వహించెను?
18. యేసులోని ఏ లక్షణమును సరిగా అభ్యాసము చేయలేము?
19. ప్రజలలోని ఏ గుణము యేసును ఎల్లవేళల కదిలించినది?
20. క్రొత్త నిబంధన యొక్క మూడవ విషయమేది?